# పహల్గామ్ అమరులకు ఘన నివాళి

## నివాళులర్పించిన జనయేత్రీ ఫౌండేషన్



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 28:-** కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా, మృతులకు నివాళులర్పించిన జనయేత్రి ఫౌండేషన్ టెర్రరిస్టుల దాడిలో మరణించిన భారతీయులకు నివాళులు అర్పిస్తూ నిరసన కార్యక్రమాన్ని మిర్యాలగూడలో ఉదయం 6 గంటలకు చైతన్యనగర్ లోని చౌదరి ఫంక్షన్ హాల్ లో సోమవారం జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పతంజలి నిత్య యోగా సభ్యులు కూడా భాగస్వామ్యం అయ్యారు. జాతీయ జెండాలు చేతబూని, భారత్ మాతకి జై అనే నినాదంతో క్యాండిల్స్ తో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, ఫౌండర్ సామాజిక కార్యకర్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ టూరిస్టులపై దాడి పిరికిపందల చర్య అని దమ్ముంటే పాకిస్తాన్ టెర్రరిస్టులు భారత్ తో ప్రత్యక్ష యుద్ధం చేయాలని, అమాయకుల ప్రాణాలు తీయడం అల్లాకు ఇష్టముండదని అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పవిత్ర గ్రంథం చెబుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయులైన రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న జనయేత్రీ సైనికులు భారత ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికి అయినా సపోర్ట్ చేస్తామని,అవసరమైతే పాకిస్తాన్తో యుద్ధానికి అయినా వెనకాడమని, ప్రాణ త్యాగాల కైనా వెనకాడ బోమన్నారు. భారతమాత బిడ్డలు హిందూ, ముస్లిం సోదరులు జనేయత్రి సభ్యులు దేశం కోసం, మట్టి కోసమే ప్రాణాలర్పిస్తామని, మతాల కోసం కులాల కోసం కాదని భారత్ మాతాకీ జై అని నినదించారు.

కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు అహ్మద్, జిల్లా సెక్రెటరీ తాజ్ బాబా, జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు అమీర్అలీ, హుస్సేన్, ప్రవీణ్, శ్రీనివాస్,యాదగిరి, మన్సూర్అలీ, పోగుల సందీప్, షాహీర్, జాకీర్, కొత్తపల్లి సైదులు, నాగేందర్, సుజాత, జ్యోతి, రమ, అలివేలు, కుమారి, బిబి,వరలక్ష్మి,మదీహ,పద్మ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.బి, వరలక్ష్మి, మదీహ, ఆ పద్మ, అఖిల్ పాల్గొన్నారు.


# వేసవి క్రీడా శిక్షణ తరగతులకు దరఖాస్తులు

## జిల్లా యువజన, క్రీడల అధికారి రాంచందర్‌రావు





నవభూమి
నల్లగొండ
అనుబంధం
29 ఏప్రిల్,2025 మంగళవారం పేజీలు:3
www.epaper.navabhoomi.in



# రైతులకు ఆధార్ తరహా కార్డులు




**యాదాద్రి-నవభూమి:** రైతులందరికీ ఆధార్ కార్డు తరహా ప్రత్యేక కార్డులు అందనున్నాయి. పథకాల అమలు కోసం 11 అంకెల యూనిక్ ఐడీతో కార్డులు జారీ చేయనున్నారు. అందుకు సంబంధించి యాదాద్రి భువనగిరి జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టేందుకు వ్యవసాయ శాఖ సన్నద్ధమవుతున్నది.

రైతులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేందుకు ఆధార్ తరహాలో 11 నెంబర్ల గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులను జారీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఆ కార్డులను వ్యవసాయ పథకాలకు అనుసంధానం చేయనుంది. ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరుడికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11నంబర్లతో సంఖ్యను కేటాయించి వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ చేయాలని భావిస్తున్నది.ప్రతి రైతు, భూమి వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రీ జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను, రైతు ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేసి ఫార్మర్ ఐడీని కేటాయిస్తారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కునూ కల్పించదు.

**ప్రయోజనాలు ఇలా..**

కేంద్ర పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రీని అనుసంధానం చేస్తారు. తద్వారా రైతుల పంటలు, వారి వద్ద ఉన్న పశు సంపద తదితర సమాచారమంతా కేంద్రం దగ్గర ఉంటుంది. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడుత లబ్ధి పొందేందుకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ ఇటీవల మార్గదర్శకాలు కూడా జారీ అయ్యాయి.ప్రస్తుతానికి రాష్ట్ర పథకాలు అయిన రైతు భరోసా, రుణమాఫీ స్కీమ్‌లకు ఫార్మర్ రిజిస్ట్రీకి సంబంధం లేదు. భవిష్యత్‌లో ఇదే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఐడీని ఉపయోగించి కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా బ్యాంక్ లింకేజీతో కూడిన ఆర్థిక సేవలు పొందే అవకాశం కూడా ఉందంటున్నారు. దీని సాయంతో రుణ అర్హత, బకాయిలు, ప్రభుత్వ పథకాల జమ తదితర వివరాలను క్షణాల్లో తెలుసుకునే వెసులుబాటు ఉంటుంది.

**త్వరలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ..**

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2.30 లక్షల మంది రైతులు ఉన్నారు. రైతు విశిష్ట సంఖ్యను పొందేందుకు ఆధార్, భూ యాజమాన్య పాస్ పుస్తకం, ఆధార్‌కు లింక్ చేసిన మొబైల్ నెంబరుతో సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ ప్రక్రియ తేదీలను త్వరలో ప్రకటించనున్నట్లు వ్యవసాయ అధికారులు చెప్తున్నారు.

# మే డేను జయప్రదం చేయాలి



# గరిడేపల్లిలో గడ్డివాములు దగ్ధం

**-షార్ట్ సర్క్యూట్ తో 4 గడ్డివాములు దగ్ధం**

**-సుమారు 90 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం**



**గరిడేపల్లి-నవభూమి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో నాలుగు గడ్డివాములు దగ్ధమైనాయి. సోమవారం ఉదయం విపరీతమైన గాలి వీయడంతో విద్యుత్ ఖమ్మం పైన ఉన్న అల్యూమినియం వైర్లు ఒకదానిని ఒకదానిని ఒకటి తాకడం వలన నిప్పు మిరుగుపడి పక్కపక్కన ఉన్న నాలుగు గడ్డివాములు దగ్ధమైనాయి. వెంటనే స్పందించిన గ్రామస్తుల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి సరైన సమయంలో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో కొప్పు లచ్చయ్య కొప్పు సైదులు కొప్పు బాలకృష్ణ కు చెందిన సుమారు 15 ట్రాక్టర్ల గడ్డివాములు దగ్ధమైనాయి. ఈ ప్రమాదంలో సుమారు 90,000 ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.

# కుక్కల బెడదను అరికట్టాలి

**కమిషనర్‌కు వాడవాసుల ఫిర్యాదు**



**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 28:-** కుక్కల బెడదను నివారించాలని మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం వాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కు వినతిపత్రంలో ఫిర్యాదు జేశారు. పట్టణంలోని 28, 43 వార్డుల పరిధిలోని సీతారాంపురంలో వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని, నిత్యం జనాలు తిరుగుతున్న సమయంలో కుక్కలు సంచరిస్తూ జనాలపై దాడులకు పాల్పడుతున్నాయని వాడల వాసులు ఆరోపించారు. ముఖ్యంగా రాత్రి వేళలో ఆయా ప్రధాన కూడలలో కుక్కలు ఉండడం వల్ల అటుగా వచ్చి వెళ్లే మహిళలు, చిన్నారులు, వృద్ధులపై ఎగబడి కాటు వేసి గాయపర్చుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం స్కూళ్లకు సెలవులు ఉండటం వల్ల చిన్న పిల్లలు వాడలో ఆడుకునే సమయంలో కుక్కలు దాడులు చేసి పిల్లలను గాయపరుస్తున్నాయని పేర్కొన్నారు. వీధి కుక్కలప వలన ఆయా ప్రాంతాల ప్రజలు బయటికి వచ్చేందుకు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి వలన రేబిఎస్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదని చెప్పారు. కుక్కలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వెంటనే నిర్మూలించాలని ఫిర్యాదులో కోరారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతవాసులు, నాయకులు మాక్దుం పాషా, ఖాదర్, ఆయూబ్, మర్కజ్ పాషా, షకీల్, షఫీ, యూనిస్, మొయిజ్, సాదిక్, నయీమ్, అలీ పాల్గొన్నారు.

# కదం తొక్కిన గులాబీ సైన్యం కదిలిన పల్లె



**పెన్ పహాడ్, ఏప్రిల్ 28( నవ భూమి)** :పెన్ పహాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గులాబీ జెండా రెపరెపలాడినాయి బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం లోని బిఆర్ఎస్ శ్రేణులు పల్లె పల్లెనా ఆదివారం బీఆర్ఎస్ జెండాలను ఆపార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గులాబీ జెండాను ఎగరవేశారు. పెన్ పహాడ్ ఒగ్గు గోపి,ధూపహాడు లో జడ వీరయ్య, ఈ సందర్భంగా దుపహాడ్ గ్రామం లో సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేసీర్ నేత్రుత్వంలో తెలంగాణ రాకతో అన్ని రంగాలలో అభివృద్ధి జరగగా.. నేడు కాంగ్రెస్ రాకతో తెలంగాణ అంధకారం లో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆతర్వాత వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు పెన్ పహాడ్ మండల బి ఆర్ ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు , మాతంగి అరవిందు, ఎరకల శేఖర్, కత్తి ఉపేందర్, మద్దెల సతీష్, శంకర్, గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్, హుస్సేన్, సుధాకర్ , సామేలు, శ్రీను, విజయ్, జడ అభినవ్, నరేష్, కత్తి మహేష్, లక్ష్మీనారాయణ, వీరయ్య, సోమయ్య తదితరులు ఉన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి



**గరిడేపల్లి,నవభూమి:**ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని మేడే ను జయప్రదం చేయాలని ఈరోజు ఎంఎస్ భవన్ గరిడేపల్లి లో సిఐటి జనరల్ బాడీ కొండా సైదులు రామారావు అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే దేశ సమైక్యత సార్వభౌమత్వం సమగ్రత ప్రజాస్వామ్య హక్కుల కోసం సిఐటి నిరంతరం పోరాడుతుందని యాకూబన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వల్ల కార్పొరేట్ సంస్థలు పారిశ్రామికవేత్తలు బాగుపడుతున్నారని దీనివల్ల వేలాదిమంది నిరుద్యోగులు కార్మికులు బాధపడుతున్నారని అన్నారు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ప్రజల హక్కులను పాలకులు హరిస్తున్నారని నయా ఉదారవాద విధానాల వల్ల కోట్ల మంది శ్రామికులు ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని అన్నారు కార్మికులకి కొనుగోలు శక్తి తగ్గి దేశంలో కోట్లాదిమంది కుటుంబాలు ఆర్ధకాలతో అలమటిస్తున్నారని అన్నారు దీని ప్రభావం పారిశ్రామిక వాణిజ్య సేవా రంగాలపై పడి కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత కరువైందని అన్నారు ఈ సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరినీ ఐక్య చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని యాకూబన్నారు చాలామంది కార్మికులకు హెల్ప్ ఏర్ బోర్డు కార్డులు ఇవ్వకుండా నిబంధనలు పెట్టడం మూలాన గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం ఆశ వర్కర్లు గ్రామీణ హమాలీలు నష్టపోతున్నారని యాకూబ్ ఆవేదన వ్యక్తం చేశారు దీనికోసం రావు రోజులలో మేడేని విజయవంతం చేసి ఐక ఉద్యమాలు చేసి కార్మిక వర్గాన్ని ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కొండ సైదులు ముత్తయ్య లెక్కవత్ రామారావు ఇషాక్ బాలకృష్ణ సైదులు మంగళగిరి నాగరాజు సిద్దయ్య గావమ్మ పున్నాచారి శ్రావణ్ శేఖర్ బి వెంకటరెడ్డి కే శ్రీనివాస్ పూర్ణాచారి పాల్గొన్నారు

# చేనేత సదస్సుని జయప్రదం చేయాలి

**జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు**





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 28:** పోచంపల్లి లో నిర్వహిస్తున్న ఇక్కత్ చేనేత పరిశ్రమపై చేనేత అవగాహన సదస్సులు జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశ్వర్లు కోరారు. పురపాలక కేంద్రంలో సోమవారం ఫంక్షన్ టై అండ్ డై ఫంక్షన్ హాల్ లో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సన్నాహక సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన తో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పయనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మరొకసారి చేనేత రంగంలో ఏర్పడిన సంక్షోభం వాటి సమస్యలను తెలుసుకునే విధంగా జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఇక్కత్ పరిశ్రమలోని నెలకొన్న సమస్యలపై చేనేత అవగాహన సదస్సుని నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. కసమావేశాన్ని జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు చేనేత కార్మికులు అభిమానులు తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల ,కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ ,పాక మల్లేష్ యాదవ్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, కార్మిక సంఘం నాయకులు అంకం పాండు, మందుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నబతిని బుడ్డ యాద గిరి, మండల, పట్టణ శాఖ పార్టీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, బోదాసు చిన్న ఈదయ్య, గునిగంటి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురివి వెంకటేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు భోగభానుమతి విష్ణు, మోట రజిత రాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్, యువజన నాయకులకు తడక గౌరీ శంకర్, ఏర్పుల శ్రీనివాస్, కుక్క కుమార్, చిలుకల సంతోష్,

# యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్‌లో అగ్నిప్రమాదం

**-ట్రయల్ రన్ సమయంలో యూనిట్-1బాయిలర్ వద్ద ఆయిల్ లీకేజి**

**-తప్పిన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం పాక్షికం**





**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 28:-** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ లోని యూనిట్ -1లో సోమవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ లీకేజీ అయ్యి మంటలు చెలరేగటంతో యూనిట్ ఒన్ పాక్షికంగా దెబ్బతిన్నది. వచ్చే నెలలో యూనిట్ వన్ ను ప్రారంభించి గ్రిడ్ కు అనుసంధానం చేయ నుండగా అందుకుగాను అధికారులు ముందస్తు ట్రయల్ రన్ నిర్వహిస్తు న్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ప్రక్రియలో సోమవారం తెల్లవారుజామున బాయిలర్ గ్యాస్ కిట్ వద్ద వత్తిడి ఎక్కువయ్యి ఆయిల్ లీక్ కావటంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ప్రమాదాన్ని గుర్తించిన అధికారులు సిబ్బంది ని అప్రమత్తం చేశారు. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక వాహనాలు వెంటనే వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇతర విభాగాలలో ఉన్న సిబ్బంది కూడా సహకారం అందించడంతో పెద్దగా ఆస్తి నష్టం,ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండానే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ట్రయల్ రన్ చేసే సమయంలో ఇలాంటి ప్రమాదాలు సహజమే అని అధికార వర్గాలు వెల్లడిస్తున్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరగడంతో లోపాలను గుర్తించి, వాటిని వీలైనంత తొందరలో సరిచేసి తిరిగి ట్రయల్ రన్ నిర్వహించ నున్నట్లు అధికార వర్గాల సమాచారం.

# వైటిపిఎస్‌లో అగ్నిప్రమాదం పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 28:** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రమాదంపై తక్షణమే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ సోమవారం ఆరా తీశారు.ప్లాంట్ ను పరిశీలించి ప్రమాదం జరిగిన తీరుపై అధికారులతో ఆరా తీశారు. యూనిట్ ఒన్ లోని బాయిలర్ వద్ద గ్యాస్ కట్ ఒత్తిడికి గురై ఆయిల్ లీక్ కావడంతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారన్నారు.మిగిలిన మూడు బాయిలర్లు రన్ చేయడంలో ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు తెలిపారన్నారు. ప్రమాదానికి గురైన బాయిలర్ గ్యాస్ కట్ ను త్వరితగతిన రిపేరు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్.బాయిలర్ రిపేరు చేసి 24 గంటల్లోపు రన్నింగ్ లోకి తీసుకువస్తామని అధికారులు వెల్లడించారు.చిన్న ప్రమాదం జరిగిందని ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బిఎల్ఆర్ అన్నారు.






# వేసవి క్రీడా శిక్షణ తరగతులకు దరఖాస్తులు



**సూర్యాపేట, నవభూమి, ఏప్రిల్ 28:**జిల్లాలో 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు మే 1వ తేదీ నుంచి జూన్ 6 వరకు వేసవి క్రీడా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి రాంచందర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్ క్రీడల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లావ్యాప్తంగా 12 చోట్ల శిక్షణ తరగతులు జరుపనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 30వ తేదీ లోపు పేర్లను నమోదు చేసుకోవాలని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అందుకు గానూ గ్రామీణ ప్రాంతాల్లో 10 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని, నిర్ధేశించిన రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 9000481112 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

శిక్షణ తరగతులు నిర్వహించే ప్రదేశాలు

తుంగతుర్తి మండలంలోని వెంపటి జెడ్పీహెచ్‌ఎస్‌లో కబడ్డీ శిక్షణ
చిలుకూరు మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో కబడ్డీ శిక్షణ
చిలుకూరు మండలంలోని పాలే అన్నారం జెడ్పీహెచ్‌ఎస్‌లో వాలీబాల్ క్రీడలో శిక్షణ
నడిగూడెం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో కబడ్డీ శిక్షణ
కోదాడ మండలంలోని కూచిపూడి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఖోఖో శిక్షణ
కోదాడ మండలంలోని గుడిబండ జెడ్పీహెచ్‌ఎస్ వాలీబాల్ శిక్షణ
సూర్యాపేట మండలం యండ్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఖోఖో శిక్షణ
సూర్యాపేట మండలం టేకుమట్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో వాలీబాల్ శిక్షణ
జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో వాలీబాల్ శిక్షణ
మేళ్లచెరువు మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో వాలీబాల్ శిక్షణ
సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రిలో అథ్లెటిక్స్ శిక్షణ
కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని కోమరబండలో వాలీబాల్ శిక్షణ

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి : జెర్రిపోతుల ధనుంజయ

**చండూరు-నవభూమి, ఏప్రిల్ 28:** ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని నిరుపేదలకే ఇవ్వాలని సీపీఎం నల్లగొండ జిల్లా చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేర్మట గ్రామంలోఇందిరమ్మ ఇండ్ల కోసం సుమారు 200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అయితే అర్హులైన వారికి ఇవ్వకుండా అనర్హులను ఎంపిక చేస్తున్నారని ఆయన అన్నారు.పభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, నారపాక శంకర్, ఈరగట్ల నరసింహ, నారపాక నరసింహ, శంకర్, మల్లయ్య, బొమ్మగోని యాదయ్య, శ్రీహరి, యాదయ్య, రమేశ్, నారపాక అండాలు, మనోహర్, లింగమ్మ, ముత్తమ్మ, లక్ష్మమ్మ, సోనగోని లక్ష్మమ్మ, సరిత, నారపాక యాదమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి చట్టం : కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

**హుజూర్‌నగర్, నవభూమి, ఏప్రిల్ 28:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకువచ్చినట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు రైతులకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ద్వారా రైతులు తమ భూముల సమస్యలు సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులతో కూడిన మ్యాప్ పొందుపరచనున్నట్లు చెప్పారు. అలాగే భవతి చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు వెల్లడించారు.గతంలో జరిగిన కమిటేషన్లపై అప్పీల్ చేసుకునేందుకు ధరణిలో అవకాశం లేదని కానీ భూభారతిలో ముటేషన్ల పై అభ్యంతరాలు ఉంటే రెండు అంచెలుగా అప్పీల్ చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకుని అక్కడికక్కడే సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు. ముందుగా ఆర్డీఓ శ్రీనివాసులు భూ భారతి చట్టంలోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేశ్ముఖ రాధిక అరుణ్ కుమార్, డీసీసీబీ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు, డీఏఓ రాజేందర్ రెడ్డి, ఏడీఏ రవి, ఇన్‌చార్జి తాసీల్దార్ నాగేందర్, ఎంపీడీఓ లావణ్య, పీఏసీఎస్ ఛైర్మన్లు శౌరరెడ్డి, జి.నాగేందర్, గోపాలరావు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి సుమబాల బదిలీ

## వీడ్కోలు సన్మానం చేసిన బార్ అసోసియేషన్




**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 28:-** మిర్యాలగూడ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ఎన్.సుమబాల బదిలీపై ఖమ్మం జిల్లా జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ అయ్యారు. సత్తుపల్లి వెళున్న సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు. నేతి సత్యనారాయణ, అలుగుబెల్లి భూపతిరెడ్డి, కార్యవర్గం, న్యాయవాదులు జడ్జిని సోమవారం వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు, ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా జడ్జి జి.వేణు, సీనియర్ సివిల్ జడ్జి సుజయ్ కుమార్, ఇతర సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు సిహెచ్ రఘురామారావు, కే శ్రీనివాస్ రెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, ఎజిపి గోదాల వెంకటరెడ్డి, న్యాయవాది రాయారపు భాస్కర్ పాల్గొన్నారు